

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం | 15 డిసెంబర్ 2025
పేజీలు 8











## భారతరత్న వాజ్‌పేయి పాలన దేశచరిత్రలో
# సువర్ణ అధ్యాయం

* ఆయన సంస్కరణలు భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపాయి
* అటల్ ఆశయం ప్రధాని మోడీతో సాకారం
* ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పష్టం
* మదనపల్లిలో అట్టహాసంగా వాజపేయి కాంస్య విగ్రహావిష్కరణ
* హాజరైన మంత్రి సత్యకుమార్,బిజెపి ప్రముఖులు,కూటమి నేతలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర (అటల్ ఆశయం – మోదీతో సుసాధ్యం) కార్యక్రమంలో భాగంగా మదనపల్లిలోని అన్నమయ్య కూడలిలో శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మాజీ భారత దేశ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి వర్యులు పుష్కర్ సింగ్ ధామి అనంతరం మదనపల్లిలోని టిప్పు సుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుష్కర్ సింగ్ ధామీ మాట్లాడుతూ భారతీయ రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయి దూరదృష్టి గల పరిపాలకుడిగా, ప్రజాస్వామ్య విలువల ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.అటల్ జీ జీవితం దేశభక్తి,మానవీయ విలువలు,సుశాసనానికి ప్రతిరూపమని తెలిపారు.ప్రభుత్వాలు వస్తాయి – పోతాయి,కానీ దేశం నిలబడానే అటల్ జీ మాటలు యావత్ భారతానికి మార్గదర్శకమని అన్నారు.అటల్ జీ ప్రధానమంత్రిగా దేశాన్ని శక్తివంతమైన దిశలో నడిపారని,అణు పరీక్షలు,రహదారి ప్రాజెక్టు,గ్రామీణ రహదారులు, టెలికాం విప్లవం వంటి చారిత్రక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. తొలిసారిగా కూటమి ప్రభుత్వాన్ని విజయవంతంగా పూర్తికాలం నడిపి,రాజకీయ స్థిరత్వానికి నిదర్శనంగా నిలిచారని పేర్కొన్నారు అటల్ జీ ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని,స్టార్టప్ ఇండియా,మేక్ ఇన్ ఇండియా,వోకల్ ఫర్ లోకల్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశం స్వావలంబన దిశగా ముందుకెళ్తోందని చెప్పారు.భారత్ ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని,అంతర్జాతీయ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా రూపాంతరం చెందుతోందని పేర్కొన్నారు. చంద్రయాన్–3, ఆదిత్య ఎల్–1 వంటి అంతరిక్ష విజయాలు,కోవిడ్ సమయంలో స్వదేశీ వ్యాక్సిన్ ఉత్పత్తి,ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల నిర్మాణం మోదీ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు.గ్రామాలన్నీ రహదారులతో అనుసంధానమవడం,వందే భారత్ రైలు ,,విమానాశ్రయాల విస్తరణ దేశ అభివృద్ధికి మైలురాళ్లుగా నిలిచాయని తెలిపారు.అలాగే అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం,కాశీ కారిడార్,ఉజ్జయినిలో మహాకాల్ లోక్ వంటి ఆధ్యాత్మిక అభివృద్ధి కార్యక్రమాలు భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయన్నారు.ఆర్టికల్ 370 రద్దు,ట్రిపుల్ తలాక్ రద్దు,పౌరసత్వ సవరణ చట్టం వంటి నిర్ణయాలు 'ఒక భారత్ – శ్రేష్ఠ భారత్' భావనను బలోపేతం చేశాయని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సుశాసనం, అభివృద్ధి,సంక్షేమంలో విశేష ప్రగతి సాధిస్తోందని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు,పోర్టు ఆధారిత పారిశ్రామిక నగరాలు,గూగుల్ డేటా సెంటర్, సెమీకండక్టర్ యూనిట్లు వంటి ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి దోహద పడుతున్నాయన్నారు.అటల్ జీ నిర్ణయంతో ఏర్పడిన ఉత్తరాఖండ్ రాష్ట్రం నేడు అభివృద్ధిలో ముందంజలో ఉందని,దేశంలో తొలిసారిగా సమాన పౌర సంహిత (యుసిసి) అమలు చేసిన ఘనత ఉత్తరాఖండ్‌కు దక్కిందని మిగతా 2లో







# బొప్పాయి మొలకలకు భలే గిరాకీ

* బొప్పాయి సాగు చేసే రైతు కలరాత మారేనా
* ఒక్క మొలక బొప్పాయి 30 రూపాయలు
* ఆందోళనలో బొప్పాయి రైతు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** బొప్పాయి సాగు అంటే రైతన్న అబ్బా అనాల్సిన పరిస్థితి ఏర్పడింది. పది రూపాయలు విలువ చేసే బొప్పాయి మొలక ప్రస్తుతం కొండెక్కింది. ఇదేందబ్బా అనుకుంటున్నారా అది అంతే సంక్షోభంలో బొప్పాయి రైతు తైవాన్ రెడ్ లేడీ విత్తన కొరత నకిలీ నారుతో వ్యాపారులు మోసాలకు సిద్ధమయ్యారు. ఈ దిశగా రైతు సాగు విషయంలో కూడా తగ్గనున్న సాగు. ఈ ఏడాది బొప్పాయి నాటుకు సిద్ధం చేసుకున్న పొలంలో మొలకల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రైతుకు ఏర్పడింది. అయినా నాణ్యమైన విత్తనాలతో వేసిన మొలకలు విషయంలో దళారులు వ్యాపారులు మాయాజాలం చేస్తున్నారన్న ఆరోపణలు గొప్ప మంటున్నాయి. బొప్పాయి వ్యాపారులు దళారులు బొప్పాయిలో రైతును మోసం చేయడానికి ఇక్కడ నుంచి ప్రారంభించిన మాఫియా సంవత్సరం ఒక్క అడుగు ముందుకు వేసి ఏకంగా బొప్పాయి మొలకల దగ్గరే చేస్తున్నారు. చిట్వేలి మండలంలో కాక రైల్వేకోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా బొప్పాయి సాగు అంటే ప్రధానంగా వాడే తైవాన్ రెడ్ లేడీ విత్తనాలతో అందించే మొలకలు ప్రధానంగా రైతులు మక్కువ చూపుతారు. అలాంటిది ఈ ఏడాది ఈ మొలకలకు బాగా డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. మొలక 30 మిగతా 2లో

# శ్రీ దేవరకొండ భానుమూర్తి శర్మ 33వ తిరుమల మహా పాద యాత్ర

-ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా లక్ష్మీగారిపల్లె వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బత్యాల





**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆదివారం శ్రీ దేవరకొండ భానుమూర్తి శర్మ" 33వ తిరుమల మహా పాదయాత్ర రైల్వేకోడూరు మండలం లక్ష్మీగారిపల్లి గ్రామ వద్దకు చేరుకోగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు అందుబాటులో లేనందున ఆయన ఆదేశాల మేరకు వారి కుటుంబసభ్యులైన మాజీ జెడ్పిటిసి, అడ్వకేట్ బత్యాల నాగరాజ ప్రసాద్ మరియు బత్యాల రెడ్డి ప్రసన్న కుమార్ స్వామివారికి పండ్లు అందజేసి స్వాగతం పలికి ఆయనతో కలిసి కొంత దూరం పాదయాత్ర చేశారు. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బత్యాల వారి స్వగ్రామమైన లక్ష్మీగారిపల్లెలో భానుమూర్తి శర్మస్వామి పాదయాత్రలో వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న వాజపేయి పాలన దేశచరిత్రలో సువర్ణ అధ్యాయం






**(మొదటి పేజీ తరువాయి)**తెలిపారు. ఈ సందర్భంగా అటల్ – మోడీ సుశాసన యాత్ర ద్వారా సుశాసనం,సేవ,అభివృద్ధి సంకల్పాన్ని ప్రజలందరికీ చేరవేయాలని,స్వదేశీని ఆదరించండి – దేశాన్ని స్వావలంబనగా మార్చండి అనే ప్రధాని మోదీ పిలుపును ప్రతి గడపకు తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాహెబ్ కలలుగన్న సమాన హక్కుల సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతోనే యూనిఫామ్ సివిల్ కోడ్ (యుసిసి) ఆలోచన రూపుదిద్దుకుందని,ఆ ఆలోచనను దేశంలో తొలిసారిగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలు చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీకే దక్కుతుందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి అభివృద్ధి,సంక్షేమం,జాతీయ భద్రతకు పునాదులు వేసిన మహానేత అని కొనియాడారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దేశమంతా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని,వ్యవసాయం,మహిళలు,యువత,ఉపాధి అంశాలపై పార్లమెంటులో సమర్థవంతంగా గళమెత్తిన అభివృద్ధి ప్రధాత అటల్ బిహారీ వాజపేయి అన్నారు. వాజ్‌పేయి హయాంలో ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన,సర్వశిక్షా అభియాన్,జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్,స్వర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్టు వంటి పథకాలు నేటి అభివృద్ధికి పునాదులయ్యాయని తెలిపారు. అలాగే దేశ భద్రత విషయంలో అణు పరీక్షల ద్వారా భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిన నాయకుడు వాజ్‌పేయి అని అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి చూపిన మార్గాన్ని నేటి ప్రధాని నరేంద్ర మోడీ మరింత బలంగా ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ రహదారులు,జాతీయ రహదారులు,ఎక్స్‌ప్రెస్ హైవేలు,ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధితోపాటు ముద్ర యోజన,స్టార్టప్ ఇండియా,మేక్ ఇన్ ఇండియా,డిజిటల్ ఇండియా,స్కిల్ ఇండియా,స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ఒకప్పుడు 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో నాలుగో స్థానానికి చేరిందని,రాబోయే రోజుల్లో మూడో స్థానానికి చేరే దిశగా వేగంగా సాగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి – సంక్షేమాలను సమాంతరంగా అమలు చేస్తోందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళల ఆర్థిక,సామాజిక సాధికారత పెరిగిందని,సామాజిక పెన్షన్లు,తల్లికి వందనం అన్నదాత సుఖీభవ,దీపం పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. శాసనమండలి ఉపసభాపతి జకియా ఖాన్ మాట్లాడుతూ అటల్ మోడీ సుపరిపాలన యాత్రలకు,సభలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని,వాజపాయ్ తరహాలోనే మోడీ అన్ని వర్గాల వారి కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని,ఆడబిడ్డల సంక్షేమం కోసం ఆత్మగౌరవం నిలబెట్టేలా పరిపాలన సాగిస్తున్నారని,నేడు మహిళలు సొంత కాళ్లపై నిలబడే విధంగా చేయూతను అందిస్తున్నారని,మైనారిటీ ఆడబిడ్డలకు దేశంలో భరోసా కల్పించారని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రజాజీవితం, దేశభక్తి,ఆదర్శ రాజకీయ విలువలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి పార్లమెంటు సభ్యుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసిన అటల్ జీ జీవిత ప్రయాణం దేశానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గోవా విముక్తి ఉద్యమం,దేశ సమగ్రత కోసం సాగించిన పోరాటాలు,పార్లమెంటులో ఆయన చేసిన ధైర్యమైన ప్రసంగాలు భారత చరిత్రలో చిరస్మరణీయమని వివరించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో దేశం అణుశక్తిగా ఎదగడం,అణు పరీక్షలతో భారత్ ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా నిలవడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. రహదారులు,టెలికాం,గ్యాస్, విమానాశ్రయాలు, పోర్టులు వంటి కనెక్టివిటీ రంగాల్లో ఆయన పాలనలో చేపట్టిన సంస్కరణల వల్లే నేటి అభివృద్ధికి పునాది పడిందన్నారు. అటల్ జీ సుపరిపాలన స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన జయంతి సందర్భంగా డిసెంబర్ 25ను సుపరిపాలన దివస్ గా ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ,అదే ఆదర్శాలను ఆచరణలో పెట్టి దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి 100వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జీవితం,సేవలు,దేశాభివృద్ధికి చేసిన విశేష కృషిని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగిందనీ అటల్ బిహారీ వాజ్‌పేయి తొలిసారి పార్లమెంటుకు ఎన్నికైన వెంటనే చేసిన తొలి ప్రసంగమే ఆయన గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆ ప్రసంగాన్ని విన్న అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈయన ఒకరోజు భారతదేశానికి ప్రధానమంత్రి అవుతారని ప్రశంసించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పదిసార్లు పార్లమెంటుకు ఎన్నికై,దేశానికి ఎనలేని సేవలు అందించిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ రహదారుల అభివృద్ధికి పీఎంఎస్‌జీవై (ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన) వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధికి బలమైన పునాది వేశారన్నారు. అలాగే వాటర్‌షెడ్లు,గ్రామీణాభివృద్ధి,పేదల సంక్షేమానికి సంబంధించిన అనేక కార్యక్రమాలను ఆయన అమలు చేశారని వివరించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దేశభక్తి,ధైర్యసాహసాలు అంతర్జాతీయ స్థాయిలో కూడా భారతదేశానికి గౌరవాన్ని తీసుకొచ్చాయని వక్తలు తెలిపారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో,ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో పాకిస్తాన్ భారతదేశానికి వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలో,దేశ హితాన్ని కాపాడడంలో వాజ్‌పేయి పాత్ర ఎంతో విశేషమైందని గుర్తు చేశారు. 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యోదయ భావనను ఆదర్శంగా తీసుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలుగా దేశాన్ని సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారని చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాల ఫలాలు చేరాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పారదర్శకమైన పరిపాలనను అమలు చేస్తోందని తెలిపారు. తల్లి గర్భంలో ఉన్న శిశువు నుండి వృద్ధుల వరకు ప్రతి దశలోనూ సంక్షేమం అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని,గర్భిణీ స్త్రీలు,శిశువులు,కిశోర బాలబాలికలకు రాష్ట్రీయ బాల సురక్షా కార్యక్రమం,రాష్ట్రీయ కిశోర్ సురక్షా కార్యక్రమాలు,పీఎం పోషణ పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. మొదటి కాన్పుకు రూ.5,000,రెండో కాన్పులో ఆడ శిశువు జన్మిస్తే రూ.6,000 సహాయం అందించే విధంగా మాతృశిశు సంక్షేమాన్ని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా నిరుపేదలకు కూడు – గూడు – గుడ్డ కల్పించాలనే లక్ష్యంతో పీఎం ఆవాస్ యోజన కింద ఇప్పటివరకు దాదాపు6 కోట్ల గృహాలు పూర్తయ్యాయని,ఆంధ్రప్రదేశ్‌లోనే 25 నుండి 30 లక్షల గృహాలు మంజూరు చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికే దక్కుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జలజీవన్ మిషన్ ద్వారా పట్టణ ప్రాంతాల్లో అమృత్ పథకం ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తున్నామని,ఆంధ్రప్రదేశ్‌కు ఈ పథకం కింద రూ.27 వేల కోట్ల నిధులు కేటాయించబడినట్లు తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కొన్ని ఆటంకాలు ఏర్పడినప్పటికీ, డబుల్ ఇంజిన్ సర్కార్ కట్టుబాటుతో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందించే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా దేశంలో ఆహార భద్రతను కల్పిస్తున్నామని,ఆంధ్రప్రదేశ్‌లోనే 2.67 కోట్ల మంది ఈ పథకం లబ్ధిదారులుగా ఉన్నారని వివరించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద పనిదినాలు,వేతనాలు పెంచి కూలీలకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా గత 18 నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని,రాబోయే ఐదు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వికసిత భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పమని,అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడమే డబుల్ ఇంజిన్ సర్కార్ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యోదయ స్ఫూర్తిని సాకారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు నిరంతరం కొనసాగాలని కోరుతూ వికసిత భారత్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైల్వేకోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ ధర్మవరం నుంచి అమరావతి వరకు 25వ తేదీన కొనసాగుతున్న అటల్ – మోడీ సుపరిపాలన బస్సు యాత్ర దేశ అభివృద్ధి,సుపరిపాలన,ప్రజాకేంద్రిత పాలన లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మహత్తర కార్యక్రమంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ యాత్రకు ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. అదేవిధంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూడా ఈనెల 25వ తేదీన అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహిస్తామన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సభకు హాజరైన ప్రతి ఒక్కరి సహకారంతో రానున్న రోజుల్లో కూడా సుపరిపాలన స్ఫూర్తితో ప్రజల కోసం పనిచేస్తామని పేర్కొంటూ,అందరి మద్దతు,ఆశీర్వాదాలతో భవిష్యత్తు కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడు,నాగోతు రమేష్ నాయుడు,రాయలసీమ జనసేన పార్టీ ఇంచార్జ్ రాందాస్ చౌదరి,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాలపల్లి శ్రీనివాసులు,టి.కృష్ణప్ప నాయుడు (టికెఎన్),బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషీధా రాజు,మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా,చల్లపల్లె నరసింహా రెడ్డి,మిట్టా వంశీ,గుడిసె దేవానంద్,బండి ఆనంద్,విజయభారతి సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,గోల్డెన్ వ్యాలీ సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.వి.రమణారెడ్డి,ఓసూరి కిరణ్ కుమార్,పులి నరేంద్ర కుమార్ రెడ్డి,భగవాన్,బర్నేపల్లి రవికుమార్,మోడెం వీరాంజనేయ ప్రసాద్,జర్మన్ రాజు,పూల నాగరాజు,భోజన వెంకటనారాయణ, బొమ్మిశెట్టి కృష్ణమూర్తి,భువనేశ్వరి సత్య,శ్రీకాంత్,నీతు చౌదరి,బాలజ్యోతి బిజెపి పార్టీ నేతలు,కార్యకర్తలు,యువజన విభాగ ప్రతినిధులు,ప్రజలు తదితరులు హాజరయ్యారు.





## బొప్పాయి మొలకలకు భలే గిరాకీ


**(మొదటి పేజీ తరువాయి)**రూపాయలుగా పలుకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. తైవాన్ లో వ్యవసాయ సంక్షోభం రావడం వల్ల అక్కడి నుంచి రెడ్ లేడీ విత్తనాలు ఇక్కడికి దిగుమతి తక్కువగా ఉన్నట్లు సమాచారం. కుప్పలు తిప్పలుగా నర్సరీలో ఏ విత్తనాలతో ఏ మొలక వేస్తారో వేసే వారికి తెలుసు కానీ రైతు కోరుకునే తైవాన్ రెడ్ లేడీ బొప్పాయి ములకలు కావాలనుకున్న రైతులకు వ్యాపారులు దళారులు నర్సరీ నిర్వాహకులు చెప్పి ధర ఖరారు చేసినట్లు రైతులు చెబుతున్నారు. మొన్నటి వరకు తుఫాను ప్రభావంతో ఉన్న కాస్త పంట పాడైపోయిన బొప్పాయి సాగు చేసే రైతన్న మరలా బొప్పాయి సాగు చేసేందుకు భూములను దుక్కి దున్ని అన్ని రకాల సిద్ధం పరుచుకున్నారు. తీరా మొలకలు నాటుదాం అనుకుంటే తలికే తెలారుల వ్యాపారుల మాయాజాలాల వలలో మొలకల రూపంలోనే రైతన్నకు అడలెత్తిస్తూఇస్తున్నారు. దీనికి కారణం వ్యాపారులు దళారులు కుమ్మక్కై రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సిండికేట్ గా ఏర్పడి ధరను ఏమాత్రం తగ్గించకుండా మొలకలు ఈ సీజన్లో ఇలాగే ఉండేలా సిండికేట్ లో మాటలు మాట్లాడుకున్నట్లు తెలుస్తుంది. ఇన్ని ఇబ్బందులు పడ్డ రైతు మొదటి కాపు దశకు తీసుకువచ్చే తలకే ఒక్క ఎకరాకు 80000 నుండి లక్ష రూపాయలు సాగుకు ఖర్చు అవుతుందని రైతులంటున్నారు. ఇప్పుడు కూడా రైతులకు నకిలీనారు ఇచ్చి మోసం చేసే అవకాశాలు మెండుగా ఉండాలని పలువురు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది చిట్వేలి మండల వ్యాప్తంగా బొప్పాయి సాగుకు బదులు రకరకాల వెలిపంటలు వేసుకునేందుకు మక్కువ చూపుతున్నారని పలువురు రైతులు అంటున్నారు. అప్పుల బారి నుండి బయటపడేలా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని చిట్వేలి మండల బొప్పాయి సాగు రైతులు వేడుకుంటున్నారు.

CHANGE OF NAME

I, Y SUJATHAMMA(OlD Name), W/O DAYALA SIVA REDDY, R/at D.NO. 3-146-14-5, Chowdeswari Nagar, Behind Chowdeswari temple, NeeruGattuvariPalle, Madanapalle, Annamayya District, Andhra Pradesh - 517325, have Changed my name to "DAYALA SUJATHA" (New Name), W/O "DAYALASIVA REDDY"

సర్టిఫికెట్స్ పోయినవి


షేక్ అజమతుల్లా, తండ్రి రహంతుల్లా షేక్, వయసు 33సం", సిద్ధారెడ్డి గారి పల్లి , సుండుపల్లి గ్రామపంచాయతి, సుండుపల్లి గ్రామం, సుండుపల్లి మండలం,అన్నమయ్య జిల్లా అయిన నేను తెలియజేయడం ఏమనగా, 07.12.2025 తేదీన సిద్ధారెడ్డి గారి పల్లి నుండి సుండుపల్లి మండల కేంద్రానికి ఆటోలో వస్తున్న సమయంలో నా పాస్ పోర్ట్ నెం.s 4649446 పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది ఫోన్ నెంబర్ కు తెలియవలసిందిగా కోరుచున్నాను. Mobile: 97003555367




## అనంతపురం వైద్యుడికి జాతీయస్థాయిలో ఘన సత్కారం

**- డాక్టర్ జమ్రుద్దీన్‌కు శ్రీసమ్మాన్ - 2025 అవార్డు ప్రదానం**

**మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** మానవ హక్కులు,సామాజిక న్యాయ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ (హెచ్.ఆర్.ఎస్.జె) సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన జాతీయ కార్యక్రమంలో అనంతపురానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ జమ్రుద్దీన్ ఎండి (హోమియోపతి)కి రాష్ట్రీయ చికిత్స సేవ – శ్రీ సమ్మాన్ 2025 జాతీయ అవార్డు ప్రదానం చేశారు.నీతి ఆయోగ్ గుర్తింపు పొందిన (యూనిక్యూ ఐడి : బిఆర్/2019/0237566) మరియు ఐఎస్ఓ 9001 : 2015 సర్టిఫికేషన్ కలిగిన హెచ్.ఆర్.ఎస్.జె సంస్థ ఈ గౌరవాన్ని ప్రకటించింది.డిసెంబర్ 10,2025న ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్.ఆర్.ఎస్.జె జాతీయ అధ్యక్షుడు రోహిత్ కుమార్ సింగ్ ఈ అవార్డును అందజేశారు.అనంతపురంలోని డాక్టర్ జమ్రుద్దీన్ హోమియోపతిక్ క్లినిక్ డైరెక్టర్‌గా డాక్టర్ జమ్రుద్దీన్ ఎన్నో ఏళ్ళుగా రోగులకు నిబద్ధతతో సేవలందిస్తున్నారు.ఆయన వైద్య నైపుణ్యం,రోగులతో వ్యవహరించే మానవీయ దృక్పథం,చికిత్స ఫలితాలు ప్రశంసనీయం కావడంతో ఈ జాతీయ గౌరవానికి ఎంపికయ్యారు.రోగుల చికిత్సలో ఆయన నైపుణ్యం అసమాన్యం,అద్భుతమైన ఫలితాలు అందిస్తున్నాయంటూ అవార్డు ప్రస్తావనలో పేర్కొన్నారు.ఈ అవార్డు అందుకోవడం ద్వారా అనంతపురం జిల్లా వైద్య రంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినట్లు పలువురు వైద్యులు,ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



## రేపు శాసనసభ్యుడు పీలేరుకు రాక

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు శాసనసభ్యుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం ఉదయం 10 గంటలకు పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో వికలాంగులకు పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. వికలాంగులకు పనిముట్లు ప్రభుత్వం సరఫరా చేసింది ఈ పనిముట్లను శాసనసభ్యుల ద్వారా పంపిణీ జరుగుతుంది. ఈ సమావేశం నియోజకవర్గ స్థాయిలో జరుగుచున్నందున రాష్ట్ర డైరెక్టర్లు, నియోజకవర్గం లోని రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కమిటీ కార్యవర్గ సభ్యులు, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, %ాఏీజ% చేర్మెన్లు మరియు డైరెక్టర్లు, సింగల్ విండో చేర్మెన్లు మరియు డైరెక్టర్లు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామం మరియు పట్టణ కమిటీ అధ్యక్షులు, నల్లారి అభిమానులు,తెలుగుదేశంపార్టీ మరియు బీజేపీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి తెలిపారు.

## మురికినీటి కాలువలపై మూతలు అమర్చండి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో గత రెండేళ్ల క్రితం మసీదు వీధి, సాలె వీధి, సిద్ధారెడ్డిగారిపల్లి లలో మురికినీటి కాలువలు నిర్మించారు.అయితే ఆ కాలవలకు మూతలు వేయకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కాలువల్లో ప్రవహించే మురుగునీటి వాసన భరించలేక ప్రజలు ముసుకొని పోవాల్సి వస్తోంది. ఈ మధ్యకాలంలో పలువురు ఈ మురికి నీటి కాలువలో పడి గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. గత మూడు మాసాల క్రితం స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి, అప్పటి ఎంపీడీవో థామస్ రాజా లు మూతలు వేయడానికి ఇచ్చిన ఆదేశాలు ఫలించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మూతలు వేయకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎంత అయినా ఉంది.

# మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణదేవరాయుల నామకరణం చేయాలి

**- మంత్రి సత్యకుమార్‌కి రేగడి ప్రసాద్ వినతి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీలో 27వ జిల్లాగా ఏర్పాటవుతున్న మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా నామకరణం చేయాలని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు,బలిజ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి జిల్లా అఖిల భారత సమైక్య ప్రధాన కార్యదర్శి,ఆలిండియా బలిజ సంఘం రాయలసీమ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి వినతి పత్రం అందజేశారు.ఆదివారం మదనపల్లి పట్టణంలో మాజీ ప్రధాని, భారతరత్న వాజపేయి విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణం ప్రాచీన చరిత్ర,సాంస్కృతిక వైభవం,స్వాతంత్ర్య ఉద్యమాల నేపథ్యం మరియు విద్యా,సామాజిక రంగాల్లో చేసిన విశేష కృషితో రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రాంతమన్నారు.ఈ ప్రాంత గత కీర్తి,వర్తమాన అభివృద్ధి మరియు భవిష్యత్ తరాల చారిత్రక అవగాహనను దృష్టిలో ఉంచుకొని సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు.అఖండ భారతదేశ చక్రవర్తిగా,తెలుగు జాతికి వన్నెతెచ్చిన మహానుభావుడు,సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రతీక అయిన కృష్ణ దేవరాయల వారి పేరు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.అటువంటి మహనీయుని పేరును మదనపల్లి జిల్లాకు నామకరణం చేయడం ద్వారా తెలుగు జాతి గౌరవం పెరుగుతుందని,చరిత్రకు తగిన గుర్తింపు లభిస్తుందని,భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైన వారసత్వం అందుతుందన్నారు.మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణ దేవరాయల జిల్లాగా నామకరణం చేయాలన్నారు.దీనిపై మంత్రి స్పందిస్తూ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో బీటీ కళాశాల కరస్పాండెంట్ వైఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ స్కూల్ బస్సు కింద పడి తొడ విరిగిపోయిన విద్యార్థిని ఆదుకోవాలి





**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూల్‌ని స్కూలుని బస్సులుని సీజ్ చేయాలి వ్యవసాయ కార్మిక సంఘం ఏఐఎస్ఎఫ్ డిమాండ్, ఆరోగ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థి దగ్గర పోయి వారి తల్లితో వాళ్ళ మామతో పరామర్శిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి ఎం జయరామయ్య ఉపాధ్యక్షులు కే వెంకటరమణ పరామర్శిస్తూ మెరుగైన వైద్యం చేయించాలని అలాగే మూడు రోజులు కూడా కాలేదు అప్పుడే డిశ్చార్జ్ చేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నా యాజమాన్యం యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది వారి తల్లిదండ్రులును కూడా బెదిరిస్తున్నట్టు ఉంది దయవుంచి ముక్కుపచ్చలారని ఆ విద్యార్థికి న్యాయం జరిగేంత వరకు అందరూ ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు కలిసి రావాలని కోరడమైనది ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన నిన్న బాల్రెడ్డిపల్లి పంచాయతీ లోని బాలాజీ నగర్ దగ్గర అదే గ్రామానికి చెందిన నల్లమల యువకాంత్ తండ్రి నల్లమల బాబు తల్లి నల్లమల గీతం వారి పుత్రుడు నలమల యూవకాంత్ శుక్రవారం రోజు బడికి పోతూ స్కూల్ వ్యాను డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వ్యాన్ ఎక్కబోతున్న విద్యార్థి పైకి దూసుకొచ్చి ఎడమ తొడ విరిగిపోయినది విక్టరీ స్కూల్ యాజమాన్యం ఎంతవరకు స్పందించకపోవడం చాలా దారుణంగా ఉంది అంతలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విక్టరీ స్కూలును మూపించాలని అలాగే వారి కుటుంబాలని 50 లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అలాగే స్కూలు బస్సులకు సంబంధించి ఆర్టీవో గారు మామూళ్ల మత్తులో మునిగిపోయారు స్కూలు బస్సులు కండిషన్లో ఉన్నాయా లేవని పర్యవేక్షణ కూడా కరువైపోయింది కోడూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని స్కూల్ బస్సులను ఒకసారి పర్యవేక్షించాలని కోరడమైనది నియోజకవర్గంలో రైల్వే కోడూరు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య కోరడమైనది వారి కుటుంబానికి న్యాయం జరిగిన పక్షంలో న్యాయం సోమవారం ఆ విద్యార్థిని తల్లిదండ్రులతో స్కూల్ దగ్గర ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలియజేస్తున్నారు.

## స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు: కార్మిక సంఘం డిమాండ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న విక్టరీ స్కూల్ బస్సు కింద పడి తొడ విరిగిపోయిన 7 తరగతి విద్యార్థిని ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి జయ రామయ్య డిమాండ్ చేశారు.స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూల్‌ని బస్సులుని సీజ్ చేయాలని వారు తెలిపారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన నిన్న బాల్రెడ్డిపల్లి పంచాయతీలోని బాలాజీనగర్ దగ్గర అదే గ్రామానికి చెందిన నల్లమల యువకాంత్ తండ్రి నల్లమల బాబు తల్లి నల్లమల గీతం వారి పుత్రుడు నలమల యూవకాంత్ శుక్రవారం బడికి పోతూ స్కూల్ వ్యాను డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వ్యాన్ ఎక్కబోతున్న విద్యార్థి పైకి దూసుకొచ్చి ఎడమ తొడ విరిగిపోయినది. విక్టరీ స్కూల్ యాజమాన్యం ఎంతవరకు స్పందించక పోవడం చాలా దారుణంగా ఉంది అంతలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విక్టరీ స్కూలును మూపించాలని అలాగే వారి కుటుంబాలని 50 లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అలాగే స్కూలు బస్సులకు సంబంధించి ఆర్టీవో మామూళ్ల మత్తులో మునిగిపోయారని ఆయన అన్నారు. స్కూలు బస్సులు కండిషన్లో ఉన్నాయా లేవని పర్యవేక్షణ కూడా కరువైపోయింది కోడూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని స్కూల్ బస్సులను ఒకసారి పర్యవేక్షించాలని కోరుతున్నాం.ఈ విషయం మీద వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య కోరుతూ వారి కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో న్యాయం సోమవారం ఆ విద్యార్థిని తల్లిదండ్రులతో సహ స్కూల్ దగ్గర ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలియజేస్తున్నాం.

## ఏరులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు, తంబళ్లపల్లె మండలాల సరిహద్దులోని చౌడసముద్రం సమీపంలో ఉన్న ఏరుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఈ ఏరు భారీ వర్షాల సమయంలో సుమారు ఆరుఅడుగుల లోతు నీటి ప్రవాహం వెళుతుంది.ఈ నీటి ప్రవాహం వలన ఈ రహదారులో రాకపోకలు నిలిచిపోతాయి. విధిలేని పరిస్థితుల్లో పలువురు వాహనాలలో ఏరు దాటడానికి ప్రయత్నించి ప్రమాదాలకు గురయ్యారు. తంబళ్లపల్లె మండలానికి చెందిన గంగిరెడ్డిపల్లి, దిగువపాలెం పంచాయతీలకు చెందిన సుమారు 10 గ్రామాలు ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు జరుగుతాయి. భారీ వర్షం కురిసి ఏరు నీటి ఉధృతి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఉపాధ్యాయుల క్రీడాసంబరం

■ ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా ■ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం పరిశీలన



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడాసంబరం ఆదివారం పట్ట ణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర క్రియాశీలకమని కొనియాడారు. విద్యతోపాటు క్రీడలల్లో విద్యార్థులను ప్రోత్సహిం చాలంటే ఉపాధ్యాయులు సైతం క్రీడల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకు ఉపాధ్యాయ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ క్రీడలను మహిళా,పురుష ఉపాధ్యాయులకు విడివిడిగా నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా క్రికెట్ బ్యాట్ చేతబట్టి చక్కని షాట్లతో అలరించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న డైనింగ్ హాల్ నందు జరుగుతున్న గ్రానైట్ పనులను పరిశీలించారు. ఈ డైనింగ్ హాల్ పూర్తయితే విద్యార్థులుభోజనంచేయడానికి ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేయగా,మిగిలిన ఖర్చును తామే భరించి రూ.50 లక్షలతో పూర్తిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని ఆయన స్ఫూర్తితో నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుసుబ్బారెడ్డి,బీదంగురునాథ్ యాదవ్,కొప్పల హరినాథ్,జీవి నాయుడు,బాలమాలి శేఖర్,చల్లా చలపతి,సాయి,టిడిపి నాయకులు మరియు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆలయాల నిర్మాణాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు



### నక్కలవాండ్లపల్లి లో రాములోరి గుడి భూమి పూజలో డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ రకాల ఆలయాల నిర్మాణాలకు ఐదు కోట్ల 40 లక్షలు నిధులు మంజూరు అయినట్లు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నూలివీడు పంచాయతీ నక్కలవాండ్ల పల్లెలో 60 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న రాములోరి గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ంలోని మాసాపేటలోని యశోద కృష్ణలయానికి 80 లక్షలు ,సంబేపల్లి మండలంలోని పెద్ద బిడికిలో కోదండరామ టెంపుల్‌కు 45 లక్షలు, నడిమి రాజు పల్లి రాములవారి దేవాలయానికి 40 లక్షలు, రాయచోటి రూరల్ మండలంలోని సిబ్యాల లో నీ అనుపల్లెలోరాముల వారి టెంపుల్కు 74 లక్షలు, భోగ్యం పల్లెలురామ టెంపుల్ కు 32లక్షలు, రామాపురం మండలంలోని ముసలిడి గారి పల్లెలో రామాలయ నిర్మాణానికి 32 లక్షలు, దూదేకుల పల్లె రామస్వామి టెంపుల్ కు 28 లక్షలు, పేమ్మడపల్లి లోని రాముల టెంపుల్ కు 25 లక్షలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఆలయాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలు పూజలు చేసుకోవడానికి అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మం దలం లోనిటిడిపినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూ ఐక్యతకు నాంది

– 300 మందికి భోజన సదుపాయం కల్పించిన ముక్కా వరలక్ష్మి




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులువారిపల్లి మండలం ముక్కావారి పల్లె టీడీపీ కళ్యాణ మండపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. హిందూ ధర్మం, హిందూ సంస్కృతి భారతదేశానికి ఆత్మ అని స్వామి వివేకానంద ప్రపంచానికి చాటి చెప్పిన ఆదర్శాలను ప్రజల్లో మరింత బలంగా నిలిపే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భావానికి వందేళ్లు పూర్తవుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని హిందూ సమాజ ఐక్యతను చాటేలా ఈ కార్యక్రమాన్ని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై సమ్మేళనాన్ని ఘనంగా ప్రారంభించారు. హిందూ కుటుంబ వ్యవస్థ, దేవాలయ వ్యవస్థ, సామాజిక సమరసతలే మన సమాజానికి మూలస్తంభాలని ఆమె పేర్కొన్నారు. మనమంతా హిందువులం, బంధువులం అనే భావనతో ముందుకు సాగితే సమాజం మరింత బలపడుతుందని ఆమె తన సందేశంలో తెలిపారు. కార్యక్రమంలో పూజ్య శ్రీ స్వామిని శ్రేయానంద సరస్వతి గారుహాజరై ఆశీర్వచనం చేశారు. చిన్మయారణ్యం ఆశ్రమం, యల్లాయ పల్లె, ఓబుళవారి పల్లె మండలం నుంచి వచ్చిన స్వామివారు హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. అలాగే ప్రధానవక్త కనికంటి రెడ్డప్ప హిందూ సమాజ ఐక్యతపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. హిందూ సమ్మేళనానికి హాజరైన భక్తులు, కుటుంబసభ్యులకోసం ముక్కా వరలక్ష్మి సుమారు 300 మందికి భోజన సదుపాయం కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సేవా భావంతో చేసిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు, హాజరైన హిందూ సమాజ సభ్యులు హర్షాతిరేకాలతో అభినందించారు. ఈ సందర్భంగా స్వామిని శ్రేయానంద సరస్వతి మాట్లాడుతూ, "ఇలాంటి సమ్మేళనాలు హిందూ సమాజాన్ని ఒక్కతాటిపైకి తెచ్చేందుకు దోహదపడతాయని, యువతలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని " పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి స్వామిని శ్రేయానంద సరస్వతికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం చిన్నారులు హైందవ మత సాంప్రదాయ విలువలు తెలియచేసే విధంగా నృత్య ప్రదర్శనను చేశారు.





## కలిసికట్టుగా జిల్లా కేంద్రం కోసం పోరాడుదాం

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** కలసికట్టుగా రాజంపేట జిల్లా కేంద్రం కోసం పోరాడుదామని అందుకు తన అండగా ఉంటానని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తిజగన్మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం నందునియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాజంపేటకు తీరని అన్యాయంచేసిందని,చేసినతప్పులనుఒప్పుకోకుండావైసీపీ వక్రబుద్ధి ప్రదర్శిస్తున్నారని,కలిసికట్టుగా ఐక్యమత్యంతో జిల్లా కేంద్రాన్ని సాధించుకుందామని పార్టీ నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ సీఎంకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఆదివారం మదనపల్లి పట్టణం,అన్నమయ్య సర్కిల్ నందు మాజీ ప్రధాని,భారతరత్నఅటల్‌బిహారీ వాజపేయి విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా బెంగళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానం హెలిప్యాడ్ వద్ద అపూర్వ స్వాగతం పలికారు. ఇందులో భాగంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమర్థవంతమైన పాలనలతో ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. స్వర్గీయ మాజీ ప్రధాని,భారతరత్నవాజపేయివిగ్రహాన్నిఏర్పాటుచేయడం శుభసూచకమన్నారు. ఆయన పాలన నేటితరం నాయకులకు ఆదర్శమని వెల్లడించారు.

## పీలేరు యూనియన్ సర్వేయర్ల సంఘం ఎన్నిక

**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు తహశీల్దారు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సర్వేఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వేయర్స్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఎలక్షన్ కమిషనర్‌గా చక్రపాణి నాయుడు ఆధ్వర్యంలో జరిగాయి. మండల సర్వేయర్స్ హరికృష్ణ,,రెడ్డిశేఖర్ అధ్యక్షతన పీలేరు డివిజన్ పరిధిలో సర్వేర్లసంఘంఅధ్యక్షుడిగాఅధ్యక్షులుగారమేష్‌బాబుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా, హర్షద్ అయూబ్ ఖాన్, సెక్రటరీగా శరత్ కుమార్, జాయింట్‌సెక్రటరీగాఅన్నపూర్ణ,కోశాధికారిగా విజయ్‌కుమార్ నాయక్ ఎన్నుకున్నారు. వీరితోపాటు ఈసీ మెంబర్లుగాఎంమనోజ్‌కుమార్, పవన్, కే గోపి, పిపవన్‌కుమార్, బిఅనిల్‌కుమార్‌రెడ్డి, జి మీనా లను ఎన్నుకోవడం జరిగింది.



# మాధవరంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపిన నాయకులు







**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం మాధవరం గ్రామపంచాయతీలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష చేస్తున్నవారికిమండల నాయకులు సంఘీభావం తెలిపి వారిని సాల్వాతా సత్కరించడం జరిగింది రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని వారు తెలియజేశారు సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు మాట్లాడుతూ ఎప్పటినుండో సిద్ధవటం మండలం కడప రెవిన్యూ డివిజన్లోనే ఉన్నదని కావున సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని వారు తెలిపారు తెలుగుదేశం పార్టీ సిద్ధపటం మండలం మాజీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి మాట్లాడుతూ సిద్ధవటం మండలం ఎప్పటినుండో కడప జిల్లాలోనే ఉన్నదని మా మండలం నుండే కడపకు త్రాగునీరువెళుతుందని తల్లి బిడ్డలాంటి సిద్ధవటం మండలాన్ని కడప జిల్లాలో నుంచి వేరు చేయవద్దు యధావిధిగా కడప జిల్లాలోని సిద్ధవటం మండలాన్నికొనసాగాలనిఅధికారులకుతెలియ జేస్తున్నానురాజంపేటనియోజకవర్గమహిళా నాయకురాలు కోటపాటీ సుబ్బమ్మ మా ట్లాడుతూ ఎప్పటిలాగానేకడప జిల్లాలోని సిద్ధవటం మండలం కొనసాగేవిధంగాచూడాలని గతంలో ఎప్పటినుండో సిద్ధవటం మండలం కడప జిల్లాలోనే ఉండేదని వారుతెలియజేశారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలంతెలుగుదేశంపార్టీ మహిళా అధ్యక్షురాలు షేక్ కమల్ బి , మాధవరం మురళి రాయల్, భాష, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లపై రీ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న డాక్టర్ సోమశేఖర్



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో వికలాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పరీక్షలను డాక్టర్ బి. సోమశేఖర్ నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు 50 మంది వికలాంగులకు వెరిఫికేషన్ నిర్వహిస్తూ ఉన్నది ఉన్నట్టుగా రాస్తూ పై అధికారులకు పంపిస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో వైద్యులు నాయకుల మాటలు విని అర్హత లేనివారికికూడా వికలాంగుల సర్టిఫికెట్లు ఇచ్చారు. అనర్హత ఉన్న వికలాంగులు ప్రతినెల 6000 రూపాయల నుంచి 11 వేల రూపాయల వరకు పెన్షన్లు తీసుకొని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వాటిని అరికట్టడానికే ఈ రీ వెరిఫికేషన్ అనే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని






, 50% అంగవైకల్యం ఉన్నవారికి అన్యాయం జరుగుతున్నది. ఈ విషయాన్ని స్పందించిన ప్రభుత్వం తిరిగి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కలకడ ,రేగల్లు వైద్యశాలలకు చెందిన కలకడడిజిటల్ ఆపరేటర్లు బాల మురళి, యశ్వంత్ పాల్గొంటున్నారు.

# జనార్ధన్ రెడ్డి ఇంట సందడి చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లెలో మాజీ ప్రధాని అటల్‌బిహారీవాజపేయి విగ్రహ విష్కరణకు హాజరైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పట్టణంలోని జీఎంఆర్ పాలిటెక్నిక్ విశ్రాంత సీనియర్ లైబ్రరేరియన్ జనార్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. ఇటీవల జనార్దన్ రెడ్డి కుమార్తె వి.శ్రీహిత,భానుప్రకాష్ రెడ్డిల వివాహం జరిగింది. వారి వివాహానికి హాజరు కాలేకపోయినందు వలన ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారు. జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో తాను చదువుకున్న రోజుల నుండి జనార్దన్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని మంత్రి గుర్తు చేసుకున్నారు. జనార్ధన్ రెడ్డి చదువులలో తనను ప్రోత్సహించి,సన్మార్గంలో నడిపారని తెలిపారు. అనంతరం జనార్దన్ రెడ్డి మంత్రి సత్య కుమార్ విద్యార్థి దశ నుండే ఎంతో చురుకుగా ఉండేవారన్నారు. బిజేపీలో జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగి ప్రస్తుతం ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేస్తుండడం ఆయన సమర్థతకు నిదర్శనమన్నారు. మదనపల్లి జిల్లా ఏర్పాటులో తనదైన పాత్ర పోషించి,ఈ ప్రాంతంపై ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా భాజపా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి,జనార్దన్ రెడ్డి సతీమణి విజయ శ్రీ,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్,బీటీ కళాశాల కరస్పాండెంట్ వైయస్ మునిరత్నం,నరసింహారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత మోదుగుల పెంచలయ్యతో చమర్తి జగన్ మోహన్ రాజు భేటీ

## చమర్తిని సత్కరించిన మోదుగుల పెంచలయ్య



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ఆదివారం నాడు రాజంపేట పట్టణం నందు టిడిపి సీనియర్ నాయకులు,శ్రీ అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత మోదుగుల పెంచలయ్య ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు – నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు కలిశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూరాజంపేటనియోజకవర్గ అభివృద్ధి, నాయకుల ఐక్యత మరియు ప్రజా సమస్యలపై ఇరువురి మధ్య చర్చించినట్లు అదేవిధంగా పార్టీ ప్రతిష్టత, నియోజక అభివృద్ధికి సంబంధించి వారి నుంచి పలు సలహాలు సూచనలు ఆయన స్వీకరిం చారు. అంతకముందు చమర్తి జగన్ మోహన్ రాజుని మోదుగులపెంచలయ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్జీవో సంఘ మాజీ అధ్యక్షులు,జిల్లామలేరియావిశ్రాంత అధికారి లావలూరి శ్రీనివాసులు,ఊటుకూరుచెరువుసంఘం అధ్యక్షులు నామ హరినాథ్, నారాయణ నెల్లూరు నాయకులు పలుకూరి ఉగ్ర రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్శిటీలో ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే

## – సైనికుల సహాయార్థం విరాళం అందజేత




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ నందు ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాడట్స్ యూనివర్సిటీ నందు సేకరించిన విరాళాలను దేశ విధి నిర్వహణలో గాయపడిన సైనికులకు,యుద్ధంలో అసువులు బాసిన వీరసైనికుల కుటుంబాలకు అందజేయనున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి,దేశ సరిహద్దులలో శత్రు దేశాల నుండి భారతదేశానికి ఎటువంటి హాని కలుగకుండా తమ కుటుంబాలను సైతం వదిలి,విపత్తుల సమయంలో సైతం ప్రజల ప్రాణాలను కాపాడే సైనికులకు మనవంతు సహాయం చేయడం మన బాధ్యత అని తెలిపారు. సైనికుల శ్రేయస్సు కోసం ఈ కార్యక్రమం నిర్వహించి,వారికి కృతజ్ఞతగా ఎన్.సి.సి క్యాడట్స్ సేకరించిన రూ. 15 వేలను ఆర్మ్డ్ ఫోర్స్సెస్ వెల్ఫేర్ ఆర్గనైజషన్ వారికి అందజేస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్,ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రికి శ్రీ శైలం ప్రసాదం అందజేత




**మదనపల్లి, మేజర్‌న్యూస్ :** మదనపల్లెలో జరిగిన అటల్ మోదీ సుపరిపాలన యాత్ర లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామికి శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ప్రసాదాలు ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, నాగోతు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# నామకరణ వేడుకల్లో గుట్ట బాబు

**సంబేపల్లి,మేజర్‌న్యూస్ :** గురిగింజ కుంట ధర్మిక సహశ్రీ నామకరణ వేడుకల్లో పాల్గొన్న టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు ). ఆదివారం సంబేపల్లి మండలం సంబేపల్లి గ్రామానికి చెందిన గురిగింజ కుంట రామచంద్ర నాయుడు గురిగింజ కుంట రమాదేవి మనుమరాలు, గురిగింజ కుంట హరి చందన,సంతోష్ నాయుడు ల కుమార్తె ధర్మిక సహశ్రీ నామకరణ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళు విద్యా ప్రాప్తితో సుఖ సంతోషాలతో గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కందూరి రామచంద్ర నాయుడు, కందూరి ఉమా నాయుడు, మట్లి ఎర్రయ్య నాయుడు, గాలివీటి ప్రభాకర్ నాయుడు, ముద్దుశెట్టి రామయ్య, రెడ్డి చైతన్య, శ్రీనివాసరాజు, రామాంజులు , వెంకటాద్రి నాయుడు, కొండమర్ల బొమ్మయ్య నాయుడు, పాతపాలెం రామాంజులు నాయుడు, గురిగింజ కుంట శివకుమార్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.



# మన్నెం రామమోహన్ ఔదార్యం



**నందలూరు మేజర్‌న్యూస్:** ఆదివారం ఉదయం సమయంలో తిరుమల దర్శనంపూర్తి చేసుకుని కర్నూలు వెళుతున్న శ్రవణ్ కుమార్ కుటుంబం కారు ప్రమాదవశాత్తు ఒంటిమిట్ట చెరువులోకి దూసుకెల్లడం జరిగింది. ఘటన జరిగినపది నిమిషాలలో అదేరూటులో నందలూరు నుండి వెళుతున్న స్పెషల్ పోలీస్ ఎస్ఐ మన్నెం. రామమోహన్ గమనించి అప్పటికే అక్కడ ఎవరు లేని సమయంలో తక్షణంస్పందించి ఆరూట్‌లోవెళుతున్నఇంకొక వ్యక్తి సహాయంతో చెరువులో నుండి ఇద్దరు మహిళలు పురుషులను కాపాడటం జరిగింది. ఈ లోపునే మన్నెం రామమోహన్ ఒంటిమిట్ట సీఐకి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి స్థానిక పోలీసులను రప్పించి వారికి ఇబ్బంది కలగకుండా తదు పరి అవసరాలనుసమకూర్చడంఅభినందనీయం. ఈ సందర్భంగా ఎస్ఐ మన్నెం రామమోహన్ మానవతా దృక్పథంతో తక్షణమే స్పందించి వారిని ఆపద నుండికాపాడటంప్రశంసనీయమనివారికి అభినందనలు తెలియజేస్తున్నాము.

# అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన బోలా శంకర్ సేవాసమితి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం శాంతినగర్ కు చెందిన పసుపులేటి నరసమ్మ అనారోగ్యంతో మృతి ఈమె శివాలయం వద్ద భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించేది ఈమెకు భర్త. కుమార్తె. అల్లుడు ఉన్నారు. ఈమెకువారితో 35సంవత్సరములక్రితం మే సంబంధాలు తెగిపోయాయి ఈమె మరణ వార్త తెలుసుకున్న వారు మేము అంత్యక్రి యలకు రాలేముమేముచేయముమీరే చేయండి అని. కొంత డబ్బు ఇవ్వగా చుట్టుపక్కల వారికిచెప్పటంతో బోలా శంకర్ సేవా సమితిఅధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు రంగనాయకులపేట వైసిపి ఇన్చార్జ్యనమలరత్నయ్యశాంతినగర్ వైసిపి ఇన్చార్జ్ షేక్ మౌలా .వాసబాబు .శివాలయంఅర్చకులు యోగిస్వామికుతెలియజేయగావీరి సహాయ సహకారాలతోకోడూరుహిందూస్మశాన వాటికలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

# రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీనేని విశ్వేశ్వర నాయుడు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు పట్టణంలోని టోల్గేట్ దగ్గర మహాత్మా గాంధీ విగ్రహం సన్నిధిలో ఆదివారం నాడు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని జేఏసీ నాయకులతో కలిసి రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని లేనియెడల మన రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని నిరాహార దీక్షలో కూర్చున్న వారకి సంఘీభావం తెలిపిన ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు .




# రైల్వే కోడూరులో రాజంపేటను జిల్లా కోసం పార్టీలకతీతంగా రిలే నిరాహారదీక్షలు





రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :
రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం టోల్ గేట్ వద్ద రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జెఏసి ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేటను జిల్లా ప్రకటించే వరకు నిరవధికంగా నిరాహారదీక్షలు కొనసాగుతా యని, ప్రతి దినం విద్యార్థులతో,పల్లె ప్రజలతో సహా ర్యాలీలు,రాస్తారోకోలునిర్వహిస్తామని, స్వచ్ఛందంగా బంద్ చేపడతామని రైల్వే కోడూరు నుంచి రాజంపేట వరకు జిల్లా చేసేవరకు ర్యాలీలు నిర్వహించి బంద్ ను ఉధృతం చేస్తామని అన్నారు. కూటమి నాయకుల విన్నపాలను మన్నించి రాజంపేట జిల్లాగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజనసేనప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,ప్రముఖపారిశ్రామికవేత్తవిశ్వేశ్వర నాయుడు,రాష్ట్రసాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం, కూటమి నాయకులు తో పాటు పార్టీలకతీతంగా స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులుమహిళలుభారీ స్థాయిలో పాల్గొన్నారు.

# శ్రీ అన్నమయ్య కీర్తన నృత్య కైంకర్యాన్ని దిగ్విజయం చేయండి

### నోబుల్ ప్రపంచస్థాయి రికార్డు శ్రీ అన్నమయ్య కీర్తన: నృత్య కైంర్యాన్ని దిగ్విజయం చేయండి



**రాజంపేట, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 1వ తేదీన రాజంపేటలో శివ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 1008 మంది నృత్య కళాకారులతో నిర్వహించనున్న నోబుల్ ప్రపంచస్థాయి రికార్డు శ్రీ అన్నమయ్య కీర్తన నృత్య కైంర్యాన్ని దిగ్విజయం చేయాలని కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ, సినీ దర్శకులు శివమణి, ప్రముఖ చిత్ర కళాకారులు నాయిని గిరిధర్, ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్వ అభ్యాసనం ఆదివారం జిఎంసి కళ్యాణ మండపంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాఘవేంద్ర వర్మ, శివమణి, గిరిధర్, సునీల్ ప్రసం గిస్తూ నృత్య కళ మీద మక్కువతో చిన్నతనంలో సినిమా పాటలకు స్టెప్పులేస్తూ జీవితాన్ని ప్రారంభించిన నృత్య గురువు పెనిగలపాటి శివప్రసాద్ నేడు ఎంతోమందికి ఆదర్శ గురువుగా, శాస్త్రీయ నృత్యానికి మకుటంలా నిలిచారని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న నిర్వహించనున్న కార్యక్రమం దిగ్విజయమై రాజంపేట కీర్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు. నృత్య గురువు పెనిగలపాటి శివప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీన జరిగే కార్యక్రమానికి నృత్య కళాకారులు సాంప్రదాయ దుస్తులతో హాజరవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను లక్కీ డ్రిప్ ద్వారా ఎంపిక చేసిన పదిమంది కళాకారులకు ఐదు రోజులపాటు ఉచితంగా మలేషియా పర్యటన ఉంటుందని తెలియజేశారు. సప్తగిరుల స్వామికి నృత్య నైవేద్యం ఇచ్చే అవకాశం పొందిన ప్రతి ఒక్కరూ ధన్యులని, చిత్తశుద్ధితో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు, తల్లిదండ్రులు, వీక్షకులు పాల్గొన్నారు.

# సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడపలోనే కొనసాగించాలి

### భాకరాపేటలో ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ఆదివారం ఉదయం ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు రాయచోటి మాకొద్దు కడప మాకు ముద్దు అంటూ రిలే నిరాహార దీక్ష వేదిక వద్ద నినాదాలు చేశారు ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు కాడే శ్రీనివాసులు నాయుడు, కోత్తమద్ది వెంకటసుబ్బయ్య( కేవీ), కాడే చెంచయ్య నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, ఏకుల రాజేశ్వర్ రెడ్డి, బాలినేని సుబ్బరాయుడు, ఎర్ర నాగు శ్రీనివాసులు, సల్ల పుల్లయ్య, కృష్ణారెడ్డి, పద్మ స్వీట్ బేకరీ సెల్వం, సర్దార్, లోకేష్ నాయుడు, ఐదవ రోజు రిలే నిరాహారదీక్షలోకూర్చున్న వ్యక్తులు వారు మాట్లాడుతూ ఒకప్పుడు సిద్ధవటం మండలం జిల్లా కేంద్రంగా ఉన్నదని సిద్ధవటంలో ఉన్న జిల్లా కేంద్రాన్ని కడపకుతరలించడం జరిగింది అప్పటినుండి సిద్ధవటంమండలానికి కడపకు అవినాభావ సంబంధాలు ఉండేవి ఇప్పటివరకు సిద్ధవటం మండలం కడప జిల్లాలోనే ఉండేది ఇటీవల సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడానికి గత నెలలో గెజట్ నోటిఫికేషన్ రావడంతో మా మండలం నుండి అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లాలంటే మాకు దాదాపు 100 కిలోమీటర్లు ఉంటుందని కావున రాయచోటికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడతామనిమాసిద్ధవటంఒంటిమిట్ట మండలాలను కడపజిల్లాలోని కొనసాగిం చాలని వారు తెలిపారు అలాగే ఆంధ్ర భద్రాచలం గా పిలవబడే ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి కళ్యాణం ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుగుతాయిని ఎప్పటినుండో ఈ రెండు మండలాలు కడప జిల్లాలో ఉండేటివి అనివారుతెలిపారుకార్యక్రమంలో స్థానిక నాయకులువందలాదిమందిసంఘీభావం తెలిపారు.

# అర్‌ఎస్‌ఏఎస్టీఎఫ్ బాలపల్లి అడవుల్లో ప్రవేశించిన ఇద్దరు అరెస్టు

### – గొడ్డళ్లు, రంపాలు స్వాధీనం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా బాలపల్లి అడవుల్లో ప్రవేశిం చిన ఇద్దరు వ్యక్తులను శనివారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణమేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ పర్య వేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందినఆర్ఎస్ఐ కె.అల్లీభాషా టీమ్ స్థానిక ఎఫ్బీఓ సాయికృష్ణతో కలసి బాలపల్లి అటవీ రేంజ్ లోని కాంగిమడుగు ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. వీరు మోతుమంగల వద్దకు చేరుకు న్నారు. అక్కడ కొంతమంది వ్యక్తులు ఒకరి వెంట ఒకరు వెళుతూ కనిపించారు. వారిని సమీపించి చుట్టుముట్టే ప్రయత్నంచేయగా వారు పారిపో సాగారు. అయితే వారిలో ఇద్దరిని పట్టుకున్నారు. వారి నుంచి రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని



తమిళనాడు జమునా మత్తూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారినితిరుపతిటాస్క్ ఫోర్స్ పోలీసుస్టేషన్‌కుతరలించగాసీఐ ఎస్. ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు కూటం ప్రభుత్వ లక్ష్యం



## డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి

**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :** ఇంటింటికి సంక్షేమ పథకాలుఅందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మం డపల్లి రాంప్రసాద్ రెడ్డి మండపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం గ్రామాలు సందర్శన మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పాలెం గొల్లపల్లి, చిన్న పోతులపల్లి నడింపల్లి, గ్రామాలలో పార్టీ బలోపేత కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సంక్షేమ పథ కాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం చేయడమే లక్ష్యమని అన్నారు గ్రామ స్థాయిలో ఇంటింటికి కార్యక్రమం నిర్వహించి సమస్యలు తెలుసుకుని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాని అన్నారు అనంతరం చిన్న పోతులూరిపల్లి డ్యాంకు జల హారతి కార్యక్రమం నిర్వహించారు అడుగడుగునా పోలురెడ్డిసుబ్బారెడ్డికి ఘన స్వాగతం పాలెం గొల్లపల్లి ప్రజలు పలికారు ఈ కార్యక్రమంలో రామచంద్ర నాయుడు,,డామ్ చైర్మన్ శివగోపాల్ నాయుడు,శివమల్లి నాయుడు,మహేష్ నాయుడు, రవీంద్ర నాయుడు,డీలర్ ఆంజనేయుల నాయుడు, మాచినేని చలపతి నాయుడు, పెయ్యాల ఆంజనేయుల నాయుడు, మల్లి నాయుడు, పేయల చలపతి నాయుడు,నంద్యాల చలపతి నాయుడు, నారే చంద్ర బాబనాయుడు,రఘుపతి నంద్యాల రమణయ్య, ఓబులేష్, ఈశ్వరయ్య, వెంకటస్వామి ,శ్రీనివాసులు,రాజు, నియోజకవర్గ మైనార్టీ సెల్ జనరల్‌సెక్రెటరీ ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రామ రాజు,బాబు స్టూడియో విజయ్ భాస్కర్,పటాన్ సాదుల్లా,మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి,దండే‌శ్రీనివాసులు,చిర్లసుధాకర్యాదవ్, రామ కృష్ణ,రవి ఆచారి,గోర ముక్తార్ అహ్మద్, నసరుద్దీన్, పచ్చిపాల ధర్మా రెడ్డి, గురుమూర్తి, మాజీ డీలర్లు వెంకటేష్ రామయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట చేసిన గ్రామ యువత

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మం డలంలోని గోవిందం పల్లి పంచా యతీలోఉన్నశంకరాపురం (కుమ్మర పల్లి) గ్రామ యువత ప్రజలు కలిసి చెరువుకట్టవద్దఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట చేయటం జరిగింది ఈ కార్యక్ర మంలోధనంజయ,వెంకటేష్, శివ కుమార్, నాగ, వెంకటరత్నం, అందరూ పాల్గొని విగ్రహ ప్రతిష్ట చేశారు.



# ఒంటిమిట్టలో జేపసీ ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష



## ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడపలోని కొనసాగించాలి

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం ఆదివారం నాడు జేపసీ కన్వీనర్ లాయర్ రామదాసు అధ్యక్షతన వైసిపి మండల అధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో 9వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష. పాల్గొన్న మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు. రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరం పనిచేయాలని ఎప్పుడు నేను అండగా ఉంటానని ఆయన అన్నారు. ఒంటిమిట్ట సిద్ధిపేట మండలాలను రాయచోటికి మరలించడం బాధాకరమని తిరిగి కడప జిల్లాలోని ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను తిరిగి కడపలోనే ప్రభుత్వాన్ని కోరారు సిద్ధవటం మండలంలో ఎంతో పవిత్రమైనటువంటి నిత్య పూజయ్యా స్వామి కోన రాయలేలిన సిద్ధవటం కోట ఏకశిలా నగరం ఒంటిమిట్ట భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట పుణ్యక్షేత్ర మైన శ్రీ కోదండ రామాలయం కలిగినటువంటి ప్రదేశాలను ప్రభుత్వం మరచి రాయచోటికి తరలించడం భావ్యం కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు శివారెడ్డి మాట్లాడుతూ రాయచోటి వద్దు కడప ముద్దు అని ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల ప్రజలు రాయచోటికి వెళ్లాలంటే కనీసం 100 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాలని అదే కడపకైతే 20 కిలోమీటర్లు మాత్రమే ప్రయాణం చేస్తారని ఈ ఆఫీసులో అయినా కూడా వికలాంగులకు వృద్ధులకు మహిళలకు సమయానికి బస్సు సౌకర్యం ఉండదని దయవుంచి ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో చేర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ గిడ్డంగుల శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి. మాజీ జిల్లా వైస్ చైర్మన్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి. రాష్ట్ర వైసిపి సిద్ధవటం మాజీ మార్కెట్ చైర్మన్ ఏ కుల రాజేశ్వరి. సీనియర్ నాయకుడు నందకిషోర్ రెడ్డి. సర్పంచులు.లక్ష్మీనారాయణ రెడ్డి. శివ నారాయణ. ఓబుల్ రెడ్డి. వైసీపీ సీనియర్ నాయకుడు. లంక రామ్ రెడ్డి. వైసీపీ సీనియర్ నాయకుడు. అబ్బిరెడ్డి. సా లా బాద్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి. వైసీపీ నాయకుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్ సీఎం,రాష్ట్ర మంత్రికి స్వాగతం పలికిన స్టేట్ డైరెక్టర్లు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అటల్-మోదీ జీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఆదివారం మదనపల్లి పట్టణం,అన్నమయ్య సర్కిల్ నందు భారతరత్న,మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ,రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని మదనపల్లె శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషాతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,వాల్మీకి/బోయ కార్పొరేషన్ డైరెక్టర్ మండ్యం ప్రభాకర్,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు,శాలివాహన కుమ్మర కార్పొరేషన్ డైరెక్టర్ భావన బాబ్జి మరియు కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగాపఠాన్‌ఖాదర్‌ఖాన్,పచ్చిపాల రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఏపీలో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోంద న్నారు. ప్రధానినరేంద్రమోడీ,ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ స్పీడుతో అభివృద్ధి జరుగుతోం దన్నారు. భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ఆదర్శవంతమైన పాలన నేటి పాలకులకు స్ఫూర్తిదాయకమ న్నారు. మదనపల్లిలో అటువంటి గొప్ప నాయకుడి విగ్ర హం ఏర్పాటుచేయడం శుభసూచకమ న్నారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ ధామి గొప్ప పాలన దక్షుడని,ఆయనపాలనలోఆ రాష్ట్రం గణనీ యమైన అభివృద్ధిని సాధిస్తోందని కొనియాడారు. ప్రధాని నరేంద్రమోడీ,సీఎంచంద్రబాబు మార్గదర్శకత్వంలో ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా అద్భుత పాలన అందిస్తూ మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు

# మదనపల్లెలో వైభవంగా వాజపేయి విగ్రహావిష్కరణ

– హాజరైన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి

– పాల్గొన్న బి.కొత్తకోట యువనాయకుడు పసుపులేటి గోపి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** అటల్ –మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా మదనపల్లి పట్టణం,అన్నమయ్య సర్కిల్ నందు ఆదివారం మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,మాజీ మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,ఇతర బిజెపి ప్రముఖులు హాజరయ్యారు. తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట నుండి యువనాయకుడు పసుపులేటి గోపి ఈ కార్యక్రమానికి హాజరై ముఖ్య నాయకులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వాజపేయి విగ్రహావిష్కరణ ఎంతో అద్భుతంగా జరిగిందన్నారు.ఆయన పాలన గురించి బిజెపి నాయకుల ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు.ప్రధాని మోడీ,సీఎం చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలయికలో ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు.ఇంతటి అద్భుతమైన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# రాయచోటిలో నేడు జరిగే ర్యాలీకి పెద్దఎత్తున తరలిరండి

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పిలుపు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా ముగిసింది.ఈ మహా యజ్ఞంలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయ కులతో కలసి సంతకాల ప్రతు లతో ఈనెల 15వ తేదీన రాయచోటిలో భారీ ర్యాలీ నిర్వహించితలపెట్టిననేపథ్యంలోతంబళ్లపల్లి నుండి వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ నేడు అనగా సోమవారం ఉదయం 9 గంటలకు తంబళ్లపల్లెలో ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి బయలు దేరడం జరుగుతుందన్నారు.కావున వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు ఉదయం 9 గంటలకు కడప రోడ్డు కుక్కరాజుపల్లి ఆర్చ్ వద్దకు చేరుకొని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డితో కలసి ర్యాలీగా వెళ్లి రాయచోటిలో కోటిసంతకాలసేకరణముగింపు ర్యాలీకి హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమా నికి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, పార్టీలో వివిధ పదవుల్లో వున్న నాయకులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,కోరారు.

# నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

ఎస్సై వినోద్ కుమార్

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి, గ్రామ సమీ పానముళ్ళపొదల్లోచాటున పబ్లిక్ స్థలంలో పేకాట ఆడుతున్నారన్న ఖచ్చితమైన సమాచారం మేరకు ఎస్సై వినోద్ కుమార్, వారి సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపైదాడిచేశారు. నలుగురు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి నుండి 6300 నగదు రెండు సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనపరచుకున్నారు. వారిపై కేసు నమోదు చేశామని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై తెలియజేశారు.



# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఘనంగా అలుమ్ని మీట్ (పూర్వ విద్యార్థుల సమావేశం)- 2025




**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో అలుమ్ని మీట్ (పూర్వ విద్యార్థుల సమావేశం) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ముఖ్యంగా అన్నమాచార్య విద్యాసంస్థల తొలి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశానికి హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ అలుమ్ని మీట్ (పూర్వ విద్యార్థుల సమావేశం) లో జేపీ మోర్గాన్, హైదరాబాద్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న శ్రీ కె. జగదీష్ ముఖ్య ఆకర్షణగా నిలిచారు. ఆయన అన్నమాచార్య విశ్వ విద్యాలయం ప్రారంభ దశల నుంచే విద్యా ప్రమాణాలు, విలువల ఆధారిత బోధనకు ప్రాధాన్యతనిచ్చిన సంస్థగా ఎదిగిందని ప్రశంసించారు. అప్పట్లో పరిమిత వనరులు న్నప్పటికీ అధ్యాపకుల అంకితభావం, క్రమశిక్షణ, నైతిక విలువలు విద్యార్థుల జీవితాలను మలిచాయని తెలిపారు. నేడు విశ్వ విద్యాలయం ఆధునిక సౌకర్యాలు, పరిశోధన ప్రోత్సాహం, గ్లోబల్ ఎక్స్‌పోజర్‌తో అగ్రశ్రేణి విద్యా సంస్థగా ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం తన వృత్తి జీవితానికి బలమైన పునాది వేసిందని ఆయన భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. అలాగే కళాశాల రెండో బ్యాచ్‌కు చెందిన శ్రీ పి. హర్షవర్ధన్ , టెక్యూరేట్ సంస్థ సీఈఓ, బెంగళూరు, అన్నమాచార్యవిశ్వవిద్యాలయంవిద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను, నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదికగా నిలిచిందని ప్రశంసించారు. నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. తన విజయానికి అన్నమాచార్యలో పొందిన విద్య, అధ్యాపకుల మార్గనిర్దేశమే ప్రధాన కారణమని పేర్కొంటూ, నేటి విద్యార్థులు విశ్వవిద్యాలయం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి , ఏఐటిఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ , అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సి. యల్లారెడ్డి , అలాగే అన్నమాచార్య విశ్వవిద్యాలయ అలుమ్ని కోఆర్డినేటర్ డా. కె. ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. అలుమ్ని–విద్యార్థుల అనుసంధానం విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని, అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన, సామాజిక బాధ్యతల పరంగా నిరంతరం ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు.










# రాజంపేట జిల్లా సాధన కొరకు జేపసీ నాయకులు మోకాళ్ళపై నిరసన

**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రం సాధించు కోవడానికి ఆదివారం పాత బస్టాండ్‌లో భారీ ర్యాలీతో రాజంపేట కోడూరు నియోజక వర్గాలకు సంబంధించి అన్ని మండలాల ప్రజలు , రాజంపేట, ఒంటిమిట్ట, సిద్ధవటం, సుండుపల్లి వీరబల్లి, చిట్వేల్, పెనగలూరు , ఓబులవారిపల్లి కోడూరు, చిట్వేలి ప్రాంత ,విద్యా సంస్థలు, అన్ని రాజకీయ పక్షాలు ప్రజలు విద్యార్థులు మేధావులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా మనందరికీ ప్రతిపక్ష నేతగా రాజంపేటకు విచ్చేసి రాజంపేట ప్రజల యొక్క ఆకాంక్షం నెరవేరుస్తానని హామీ ఇచ్చినటువంటి ప్రదేశంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నెరవేర్చాలని ప్రజాగర్జన కార్యక్రమం చేపట్టదలుచుకున్నాం జేఏసీ ఆధ్వర్యంలో అని జెసి నాయకులు తెలియజేశారు. అలాగే అన్ని మండలాల జేఏసీలు నియోజకవర్గాల జేఏసీలతో కలుపుకొని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల యొక్క ఆకాంక్ష నెరవేర్చేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేసుకుంటూ ముందుకు వెళ్దాం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని చెప్పి రాజంపేట అందరి ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి నియోజక వర్గం పార్లమెంట్ సెగ్మెంట్ ఆ దినం కొద్దిమంది కుట్ర కుతంత్రాలతో రాజంపేట కు అన్యాయం జరిగింది అదే కాక చావున స్వచ్ఛందంగా యావత్ ప్రజానీకం దీనిలో భాగస్వామ్యమై నేను సైతం అంటూ రాజంపేట జిల్లా కేంద్రం సాధించుకోవడానికి సంసిద్ధం కావాలని జేఏసీ పిలుపునిస్తుంది. రాజంపేట పాత బస్టాండ్ ఆవరణలో మోకాళ్ళపై రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. జేఏసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ నాయుడు, ఈశ్వరయ్య, రాజశేఖర్ నాయక్, మహదేవయ్య, రెడ్డయ్య, డిఎల్ ఆర్ మనీ, సంజీవ రాయుడు, డాక్టర్ నవీన్ , డిఎస్ రావు, మంద శీను, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట ఎస్ఐగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీనాయకులు ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంఅందజేసిఅభినందనలు తెలిపారు. ప్రజల సహకారంతో నేరరహిత ఒంటి మిట్టకు కృషి ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై పెట్టిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, చట్ట వ్యవస్థలను కట్టుదిట్టంగా అమలు చేస్తానన్నారు. నేరాలకు తావు లేకుండా ప్రజల సహకారంతో నేరరహిత ఒంటిమిట్టగా మండలాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ సత్కార కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, బొడ్డే వెంకటరమణ నాయుడు,సాలాబాద్‌బుజ్జి, ఎంపీటీసీ భాష , బాలకృష్ణ,చంద్రమౌళి,శివ, ప్రతాప్ రెడ్డి, పాటయ్య, శంకర్ దాదా ,ఆదినారాయణ లతో పాటు పలువురుటీడీపీమండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఒంటిమిట్ట వంటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ శాఖకు ప్రధాన బాధ్యతగా ఉందని నాయకులు పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు అవసరం: ఈసందర్భంగానాయకులు మాట్లాడుతూ, శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి నిత్యం వేలాదిగా వచ్చే భక్తులు, పర్యాటకుల భద్రతపై ప్రత్యేకదృష్టిసారించాలని సూచించారు. అసాంఘిక కార్యకలా పాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పోలీస్ వ్యవస్థ ద్వారానే శాంతియుత వాతావరణం నెలకొంటుం దని వారు అభిప్రాయ పడ్డారు. ప్రజల విశ్వాసాన్ని పొందేలా విధులు నిర్వహించే పోలీస్ అధికారి ఎల్లప్పుడూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. చిన్న సమస్యలకేపెద్దవివాదాలుతలెత్తకుండా చట్టబద్ధంగా పరిష్కార మార్గం చూపాలని సూచించారు.

- ఎస్సైని ఘనంగా సత్కరించిన టీడీపీ నాయకులు
- ప్రజల సహకారంతో నేరరహిత మండలంగా తీర్చిదిద్దుతామని ఎస్ఐ హామీ
- శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన



# ఉత్తమ తెలుగు భాషోపాధ్యాయినికి అవార్డు..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం సోంపల్లి పంచాయతీకి చెందిన బిసన నిర్మల తెలుగు భాషా ఉపాధ్యాయిని ఆదివారం తిరుపతి సంస్కృతి విద్యాపీఠంలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర సంస్కృతి వారు నిర్వహించినఅవార్డుల ప్రధానోత్సవంలో నేషనల్ తెలుగు ప్రతిభా పరీక్షల అవార్డ్స్ ప్రధానోత్సవంలోభాగంగావరుసగా3సంవత్సరాల 2023, 2024,2025 నుండి ఉత్తమ తెలుగు భాషోపాధ్యాయిని అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా కురుబలకోట కేజీబీవీ10వ తరగతి విద్యార్థిని భార్గవి నేషనల్ తెలుగు టాలెంట్ టెస్ట్ లో గెలుపొంది రాష్ట్రస్తాయి ద్వితీయ బహుమతిగా 3000రూనగదుబహుమతి, మెమెంటో, ప్రశంసాపత్రం, సంస్కృత విద్యాపీఠం ఊకులపతి డా ఎస్.ఆర్.కృష్ణమూర్తి చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే తెలుగు భాష పట్ల వివిధ జిల్లాలలోని తెలుగు ఉపాధ్యాయులను పిల్లలను ప్రోత్సహిస్తున్నందుకు,బిసన నిర్మల తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నదుకు వరుసగా 3 సంవత్సరాల నుండి 5000 రూ క్యాష్ అవార్డ్, మెమెంటో, ప్రశంశాపత్రం ఫోటో,టిటిడి క్యాలండర్, డైరీ, తిరుమల లడ్డు ఇచ్చి సంస్కృత విద్యాపీఠం ఉపకులపతి చేతుల మీదుగా సన్మానం జరిగింది. అవార్డు గ్రహీతకు తోటి సిబ్బంది,మిత్రులు, విద్యార్థులు అభినందించారు.

# గంగిరెడ్డిపల్లి వీధులలో సిసి రోడ్లు నిర్మించండి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి పంచాయతీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పంచాయతీలోని గోవిందువారిపల్లె, గిరిజన తండాలు, గంగిరెడ్డిపల్లి లలో పలుచోట్ల సిమెంట్ రోడ్లు, మురికినీటి కాలువలు లేక మురికి నీరు రోడ్లమీద పారుతున్నాయి. వర్షాకాలం ఈ రోడ్లు బురదమయంగా మారి నడవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి గ్రామంలో మురికినీటి కాలువలతో పాటు సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# అటల్ బిహారీ మోదీ సుపరిపాలన యాత్ర

## బహిరంగ సభ విజయవంతం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**
రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మదనపల్లిలో జరిగిన మహా బహిరంగ సభకు హాజరైన సందర్భంగా ఈ సభ విజయవంతంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ముగిసాయి. భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన అటల్ బిహారీ వాజపేయి ,మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా మదనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసారు. ఈ బహిరంగ సభ విజయవంతంగా



పూర్తయింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను ఘనంగా నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామ్ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సభను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో పుష్కర్ సింగ్ ధామ్ మాట్లాడుతూ ప్రజల మన్ననలను పొందిన మహా నేత శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఆవిష్కరణల సృష్టికర్తగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని సభలో వక్తలు గుర్తు చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన ఆయన సుపరిపాలన దేశానికి దిశానిర్దేశం చేసిందని పేర్కొన్నారు. ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు, విప్లవాత్మక నిర్ణయాలు నేటి భారతదేశానికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను భావితరాలకు తెలియజేయడం, ఆయనఆశయాలనుప్రజల్లోమరింతగా తీసుకెళ్లడం అనేలక్ష్యంతోనేఅటల్,మోదీసుపరిపాలన యాత్రను



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు అభినందనలు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సభా ప్రాంగణంలో వేచి ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అటల్, మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా నిర్వహించిన ఈ మదనపల్లి బహిరంగ సభ విజయవంతంగా ముగిసిందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు.



# రాయచోటిలో నేడు జరిగే ర్యాలీకి పెద్దఎత్తున తరలిరండి

**– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పిలుపు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:**
ప్రభుత్వమెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా ముగిసింది. ఈ మహా యజ్ఞంలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో కలసి సంతకాల ప్రతులతో ఈనెల 15వ తేదీన రాయచోటిలో భారీ ర్యాలీ నిర్వహించి తలపెట్టిన నేపథ్యంలో తంబళ్లపల్లి నుండి వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ నేడు అనగా సోమవారం ఉదయం 9 గంటలకు తంబళ్లపల్లెలో ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి బయలుదేరడం జరుగుతుందన్నారు. కావున వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు ఉదయం 9 గంటలకు కడప రోడ్డు కుక్కరాజుపల్లి ఆర్చ్ వద్దకు చేరుకొని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డితో కలసి ర్యాలీగా వెళ్లి రాయచోటిలో కోటి సంతకాల సేకరణ ముగింపు ర్యాలీకి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,పార్టీలో వివిధ పదవుల్లో వున్న నాయకులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, కోరారు.

# అటల్ -మోదీ సుపరిపాలన యాత్రలో మదనపల్లి బహిరంగ సభ ఘన విజయం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** విజయవంతంగా ముగిసిన అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా మదనపల్లి సభలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "అటల్ -మోదీ సుపరిపాలన యాత్ర"లో భాగంగా మదనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను ఘనంగా నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామ్ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సభను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ నేపథ్యంలో శ్రీ పుష్కర్ సింగ్ ధామ్ మాట్లాడుతూ "ప్రజల మన్ననలను పొందిన మహానేత శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారు "ఆవిష్కరణల సృష్టికర్త"గా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని సభలో వక్తలు గుర్తు చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన ఆయన సుపరిపాలన దేశానికి దిశానిర్దేశం చేసిందనిపేర్కొన్నారు. ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు, విప్లవాత్మకనిర్ణయాలునేటి భారతదేశానికి మాత్రమే కాకుండాభవిష్యత్‌తరాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని"తెలిపారు. ఈ సందర్భంగా అరవ





శ్రీధర్ మాట్లాడుతూలి వాజ్‌పేయి గారు దేశానికి చేసిన సేవలను భావితరాలకు తెలియ జేయడం, ఆయనఆశయాలనుప్రజల్లోమరింతగా తీసుకెళ్లడం అనే లక్ష్యంతోనే "అటల్-మోదీ సుపరి పాలన యాత్ర"నునిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు అభినం దనలు . ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సభా ప్రాంగణంలో వేచి ఉండికార్యక్రమాన్నివిజయ వంతం చేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు. అటల్-మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా నిర్వహించిన ఈ మదనపల్లి బహిరంగ సభ విజయవంతంగా ముగిసింది.

# రాయచోటిలో నేడు జరిగే ర్యాలీకి పెద్దఎత్తున తరలిరండి

**– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పిలుపు**




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:**
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా ముగిసింది. ఈ మహా యజ్ఞంలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో కలసి సంతకాల ప్రతులతో ఈనెల 15వ తేదీన రాయచోటిలో భారీ ర్యాలీ నిర్వహించి తలపెట్టిన నేపథ్యంలో తంబళ్లపల్లి నుండి వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ నేడు అనగా సోమవారం ఉదయం 9 గంటలకు తంబళ్లపల్లెలో ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి బయలుదేరడం జరుగుతుందన్నారు. కావున వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు ఉదయం 9 గంటలకు కడప రోడ్డు కుక్కరాజుపల్లి ఆర్చ్ వద్దకు చేరుకొని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డితో కలసి ర్యాలీగా వెళ్లి రాయచోటిలో కోటి సంతకాల సేకరణ ముగింపు ర్యాలీకి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, పార్టీలో వివిధ పదవుల్లో వున్న నాయకులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ టౌన్ కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ ,కోరారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత,సంపూర్ణ ఆరోగ్యం

**– ప్రపంచ మెడిటేషన్ డేలో భాగస్వాములు అవ్వండి – ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ క్రాంతి వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
మనసు ప్రశాంతకు,ఆరోగ్యానికి,ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం ఎంతో అవసరమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ క్రాంతి తెలిపారు. ఆదివారం స్థానిక కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గురుదేవ్ రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో మెడిటేషన్ కార్యక్రమం చాలా ముఖ్యమైందని తెలిపారు. ఇందులో చేపట్టే సుదర్శన క్రియ మనిషి జీవితంలో ఎంతో మార్పు తీసుకొస్తోందని,మానసిక ఒత్తిడిని అధిగమించి ప్రశాంతకరమైన జీవితం గడిపేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ఈ నెల 21న ప్రపంచ మెడిటేషన్ డే సందర్భంగా గురుదేవ్ రవిశంకర్‌యునైటెడ్‌కింగ్‌డమ్ నుంచి మెడిటేషను లో పాల్గొంటారని,ఈ కార్యక్రమంలో 180 దేశాల నుంచి సుమారు 800 కోట్ల మంది వర్చువల్ విధానంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున ప్రతిఒక్కరూ 21వ తేది రాత్రి 8.30 గంటలకు



యూట్యూబ్ లో గురుదేవ్ రవిశంకర్ ఛానల్ కు లాగిన్ అయ్యి లోకంతోపాటు మనమూ ధ్యానంలో మమేకంకావాలనిపిలుపునిచ్చారు. ఈ సమావేశం లో మదనపల్లె ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు,ఆర్ట్ ఆఫ్‌లివింగ్‌అపెక్స్‌మెంబర్ ఓంప్రకాష్ పాల్గొన్నారు.